నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
18 డిసెంబర్
2023
పేజీలు 8
పల్నాడు జిల్లా



జనగణన జరిగితే..

## చట్టసభలకు సామాన్యుడు

- బీసీలు ఎన్నటికీ పల్లకి మోసే బోయిలేనా..?
- డబ్బే ప్రధానంగా అభ్యర్థులను వెతుకుతున్న పార్టీలు
- స్థానిక పీఠానికే పరిమితమైన సామాన్యుడు
- స్థానిక పీఠంలో 50 శాతం ఇచ్చామంటూ పార్టీల ముక్తాయింపు
- 2024 ఎన్నికల్లో బీసిలకు 50 శాతం ప్రాతినిధ్యం ఉంటుందా..?
- విప్లవాత్మక మార్పులు వస్తున్న నేపధ్యంలో నిశితంగా గమనం
- అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకుంటున్న 'బీసి' యువత
- సామాన్యులను పార్లమెంటుకు పంపి శ్రీకారం చుట్టిన వైఎస్ జగన్

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

రాజకీయం.. వినటానికి, కనటానికి చాలా సాఫ్టుగా ఉంటుంది. దాని లోతుల్లోకి వెళితే ధనవంతులకు 'కవచం'లా కన్పిస్తుంది.ఆధునిక రాజకీయ వ్యవస్థలో ధనవంతులే రాజకీయాలను శాసించే పరిస్థితి ఉందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.స్వాతంత్రం సిద్ధించిన దగ్గర నుంచి నేటి వరకు పార్టీలకు పల్లకిమోసే బోయిలుగా ఉన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా రాజకీయంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపధ్యంలో సామాన్యుడి వస్తున్న రాజకీయ మార్పులకు అనుగుణంగా పార్టీలు తమ స్టాండును మార్చుకుంటున్నాయి. దీంతో బీసిలకు స్థానిక పీఠంపై 50 రిజర్వేషన్‌ను ఇచ్చి పదవులను కట్టబెడుతున్నారు. 2021 లో జరిగిన స్థానిక ఎన్నికల్లో 50 శాతంకు మించి ప్రధాన పార్టీలు అవకాశం కల్పించిన నేపథ్యంలో బీసిలకు కొంత ఊరట లభించిందని చెప్పవచ్చు. అయితే చట్ట సభలకు వీరికి అవకాశం మృగ్యమైన క్రమంలో 2024 ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్య **మిగతా 3వ పేజీలో**



# గురజాలలో పరిణామాలపై అధిష్టానం గుస్సా..!!

ఆదిపత్య రాజకీయాలకు పెట్టింది పేరుగా మారిన పల్నాడులో ఇటీవల వైసిపిలో జరుగుతున్న పార్టీ అధిష్టానాన్ని చికాకుకు గురి చేస్తున్నాయి. ఎన్నిసార్లు నచ్చ చెప్పాలని చూసినా నేతల మధ్య అగాధం పెరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో గత రెండు మాసాలుగా జరుగుతున్న పరిణామాలు, వ్యాఖ్యలపై అధిష్టానం సీరియస్ అయినట్టు సమాచారం అందుతోంది. గురజాల నియోజకవర్గంలో ఏం జరుగుతుందనే దానిపై ఇంటిలిజెన్స్ ఇచ్చిన నివేదికను పరిగణలోకి తీసుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎం కార్యాలయంలో ఉన్న ధనుంజయ రెడ్డిని ఆదేశించినట్లుగా సమాచారం. పల్నాడులో చిన్నచిన్న కారణాలే పెద్దవిగా మారుతాయి అన్న విషయం పల్నాడు లో నివసించే ప్రతి ఒక్కరికి తెలుసు. ఈ నేపథ్యంలో రాజకీయాలలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మళ్లీ పల్నాటిలో అలజడిని సృష్టింపజేస్తున్నాయి. ఇప్పటికే, రెండు ప్రధాన పార్టీల మధ్య చోటుచేసుకుంటున్న ఆధిపత్య పోరు గ్రామాలను చుడుతున్నాయి.

**నేటి దినపత్రి సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

- సీఎం జగన్ దృష్టికి వెళ్లిన గురజాల పరిణామాలు
- వెంటనే పిలిపించి మాట్లా మాట్లాడండి
- మళ్లీ రంగంలోకి దిగిన సజ్జల, ధనుంజయ రెడ్డి
- గురజాల, నరసరావుపేట సిటింగ్‌లను మార్చే ప్రసక్తే లేదు
- మీ పని మీరు చేసుకొండని కాసు, గోపిరెడ్డిలకు అధిష్టానం సూచన



స్థానిక సంస్థల ఎన్నికల్లో మేము అంటే మేము అన్న విధంగా గ్రామంలో రెండు గ్రూపులుగా మారిపోయారు మారిపో తున్నారు. ఇది ఒక అంశం అయితే, స్వ పార్టీలోనే ఆధిపత్య పోరు నడుస్తోంది. ఇటీవల పల్నాడు ప్రాంతంలో చోటుచేసు కుంటున్న పరిణామాలు పార్టీ ఉనికికే ప్రశ్నార్థకంగా మారాయి. పల్నాడు ప్రాంతంలో ప్రధాన పార్టీలైన టిడిపి వైసిపిలు ప్రతిష్టాత్మకంగా ఎన్నికల్లో గెలవాలని చూసుకుంటున్నాయి. మళ్లీ పార్టీ జెండా ఎగరవేయాలని అధికార వైసిపి, పూర్వ వైభవం సాధించుకోవాలని టిడిపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో పార్టీల టికెట్ ప్రధానాంశంగా మారింది. ప్రతిపక్షం **మిగతా 3వ పేజీలో**




సమస్యల సెగ్మెంట్లపై..

# వైసిపి అధిష్టానం ఫోకస్

- ఎమ్మెల్యేల దిశ మారుస్తున్న అధిష్టానం
- అసంతృప్త నేతలకు బుజ్జగింపులు,పదవుల హామీలు
- సీనియర్లు, నేతల మధ్య నెలకొన్న అగాదం తొలగింపు యత్నం
- ఇక నుంచి పార్టీ ఆదేశాలతోనే నడవాలని ఆదేశం
- ఎన్నికల నోటిఫికేషన్‌లోగా బలమైన సెగ్మెంట్లుగా రూపాంతరం
- సమస్యల పరిష్కారం కోసం సజ్జల, ధనుంజయరెడ్డి

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడుతోన్న నేపథ్యంలో అధికార వైసిపి దూకుడు పెంచింది.ఒక వైపు టిడిపి,మరో వైపు జనసేన ఎన్నికల యుద్ధరంగంలోకి దూసుకొచ్చిన తరుణంలో వారి కంటే ఒక అడుగు ముందుగా ఉండాలన్న భావనతో అధికార పార్టీ వ్యూహాత్మక అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను లేకుండా చేసేందుకు వైసిపి అధిష్టానం కాయకల్ప చికిత్సకు శ్రీకారం చుట్టినట్లుగా సమాచారం. గడిచిన నాలుగున్నర ఏళ్ళ పాలనపైనే దృష్టి సారించిన వైసిపి ఎన్నికలు మరో నాలుగు మాసాలు ఉండగానే పార్టీ,నియోజక వర్గాలలోని అంతర్గత **మిగతా 3వ పేజీలో**

## జెయంజీ వృద్ధులకు అన్నదానం,దుప్పట్లు పంపిణీ



దుర్గి,మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన దుర్గి జెయంజీ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమాన్ని మదర్ థెరిస్సా సేవాసమితి మాచర్ల వారి సారథ్యం లో ప్రెసిడెంట్ కసిరెడ్డి శాంతిరెడీ అధ్యక్షతన ఆదివారం జెయంజీ వృద్ధాశ్రయం లో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దుగ్గెంపూడి రాయశౌరెడ్డి ,అగతమ్మపుణ్య దంపతుల సుపుత్రుడు క్రాంతి సుధాకర్ రెడ్డి 40వ జన్మదిన శుభసందర్భం గా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన మదర్ థెరిస్సాను స్ఫూర్తి గా తీసుకుని అనాథులకు సహాయ సహకారాలు అందిస్తూ సేవ చేయాలన్నారు. జక్కిరెడీ మర్రెడ్డీ పాల్గొని మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులు మిన్న అని మదర్ థెరిసా మాటలను జ్ఞాపకం చేశారు. ఈ మదర్ థెరిస్సా సేవాసమితీకి నూతన అధ్యక్షుడు గా గాదె కిరీటి రెడ్డిని. ప్రధాన కార్యదర్శి గా మోరా భాస్కర్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. వీరువురు మాట్లాడుతూ విధి నిర్వహణయే ఘనతకు మార్గమన్న సత్యంను విడనాడమన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మా మర్రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి,పాపిరెడ్డి,చిన్నపు రెడ్డి,అంతోనమ్మ నిర్మలా జ్యోతి,చిన్న శౌర్యులు,క్రాంతి శృతిక,సిస్టర్లు సూఫీరి యార్ వీటీషియ. సీమ. మేరీ శశీన్. శౌర్యులు పాల్గొన్నారు.

## ట్రినిటి లూథరన్ చర్చిలో సెమి క్రిస్మస్



చిలకలూరిపేట, మేజర్న్యూస్: పట్టణంలోని బ్యాంక్ కాలనీ ట్రినిటీ లూథరన్ చర్చిలో ఆదివారం సెమి క్రిస్మస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ నల్లపు మరియదాసు ప్రత్యేక క్రిస్మస్ సందేశం వినిపించారు. అలాగే క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డిలిగేట్స్ మండే రమేష్, గోసు లాజరు, సంఘ పెద్దలు మాదాసు శారద, విక్టర్ భాస్కర్, కోటి రత్నం, బాబు, ఏలియా, జయపాల్, విక్టర్, మహిళ సంఘస్థులు, యువ సంఘస్థులు పాల్గొన్నారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు.

# చెరువును తలపిస్తున్న రహదారి



- పంచాయతీ వాటర్ పైప్ లైన్ పగిలి నీరు రహదారి పైకి
- మూడు రోజులుగా పట్టించుకోని గ్రామ,మండల అధికారులు , ప్రజాప్రతినిధులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు , వాహనదారులు



కారంపూడి మేజర్న్యూస్: కారంపూడి మాచర్ల వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి గుంతలతో ఉంది .గుంతలను లెవెలింగ్ చేసేందుకు ప్రొక్లైనర్ తో రోడ్ ను త్రవ్వి గుంతలను పూడ్చారు . ఈ క్రమంలో సచివాలయం 2 వద్ద ఇంటికి వెళ్లే పంచాయతీ పైప్ లైన్ పగిలింది . మూడు రోజులుగా నీరు వృధాగా పోతున్న పట్టించుకున్న అధికారులు లేరు. చివరకు ఆ నీరు రోడ్ పైకి వచ్చి చెరువుల మారింది. కారంపూడి నుండి మాచర్ల కు వెళ్లే ప్రజలు ,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా కనీసం ఇటువైపు కన్నెత్తి చూడలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కనీసం మండల అధికారులు కలుగచేసుకొని నీటిని రోడ్ పై నుండి డ్రైనేజి లోకి దారి మళ్లించాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు. ఈ సమావేశంలో స్థానిక జనసేన పార్టీ బుస రామాంజనేయులు మాచర్ల నియోజకవర్గ సంయుక్త కార్యదర్శి మండల అధ్యక్షుడు కేసనపల్లి కృష్ణబాబు పట్టణ అధ్యక్షులు తెల్లగనేని లక్ష్మయ్య ఏడుకొండలు బండికర సైదారావు (శశి) తదితరులు పాల్గొన్నారు.

# "రవి కుమార్" కి ఎస్ వి రంగారావు జాతీయ కళారత్న పురస్కారం ప్రధానం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: సత్తెనపల్లి పట్టణానికి చెందిన వర్ధమాన కళాకారుడు బెజగం రవి కుమార్ కి ఎస్ వి రంగారావు జాతీయ కళా రత్న పురస్కారం దక్కింది. కె ఆర్ ఫౌండేషన్, లిటిల్ ఛాంప్స్ అకాడమీ అఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించ బడిన ఈ కార్యక్రమం లో వివిధ రంగాల్లో ప్రావీణ్యం గడించిన కళాకారులకు అవార్డులను ప్రధానం చేశారు. కళలు, కవిత్వం, సమాజ సేవా, వైద్యం, భరత నాట్యం లో బాల బాలికలకు ఎస్ వి రంగారావు, చంద్రమోహన్, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పురస్కారాలను ప్రధానం చేసారు. ఈ పురస్కారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంకు చెందిన వర్ధమాన పౌరాణిక కళాకారుడు బెజగం రవి కుమార్ కి ఎస్ వి రంగారావు జాతీయ పౌరాణిక కళా రత్న పురస్కారం ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఛాంప్స్ అధినేత కె. బుచ్చేశ్వర రావు, సమాజ సేవకురాలు విజయలక్ష్మి,, డాక్టర్ శైలజ, జోగి మంజుల, పుర ప్రముఖు లు రామచందర్, పాల్గొన్నారు. రవి కుమార్ కి ప్రశంస పత్రం జ్ఞాపిక శాలువ, నూతన వస్త్రాలు ప్రధానం చేసారు. లిటిల్ ఛాంప్స్ అధ్యక్షుడు బుచ్చేశ్వరరావు రవికుమార్ ని అభినందిస్తూ భవిష్యత్ లో మరిన్ని పౌరాణిక సాంఘిక పత్రాలు పోషించి మంచి పేరు ప్రఖ్యతులు గడించాలని అన్నారు. సత్తెనపల్లి లోని వివిధ కళా పరిషత్ ఆద్యక్ష, కార్యదర్శులు కళాకారులు రవి కుమార్ ను అభినందించారు.

# పవర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం




మాచర్ల టౌన్, మేజర్న్యూస్: వికలాంగులకు, వృద్ధులకు, నిరాశ్రయులకు తమ వంతు సహాయ సహకారాలందిస్తూ వారి నిత్యావసరాలు అందించే సదుద్దేశ్యంతో పవర్ ఫౌండేషన్ ఏర్పాటు చేయటం జరిగిందని పవర్ ఫౌండేషన్ అధ్యక్షులు, లాయర్ జి. జయానందరావు అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణములోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో రూ.10 వేల విలువైన దుప్పట్లు 50 మందికి పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమునకు ముఖ్య అతిథిగా ఎస్ విజెపిపిఎస్ జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ పవర్ ఫౌండేషన్ అధ్యక్షులు, లాయర్ జి. జయానందరావు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభిన ందనీయ మన్నారు. ఇలాంటి సేవా కార్యక్ర మాలు భవిష్యత్తులో మరిన్ని చేయా లని ఆశించారు. అనంతరం జయానం దరావు మాట్లాడుతూ తమ సేవా సంస్థ ప్రధాన ఉద్దేశ్యం అనార్తులను ఆదుకోవటమే నన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వై. సాంబశివరావు, ఆర్. రంగానాయక్, పేరం రత్నారావు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## సైదులు కుటుంబాన్ని పరామర్శించిన జాన్ సైదా



చిలకలూరిపేట, మేజర్న్యూస్: మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామానికి చెందిన సైదులు అనారోగ్య కారణాలతో కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది. ఆదివారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్ సైదా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి పిల్లల చదువుల నిమిత్తం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ నిరుపేద పిల్లల చదువు ఏ కారణం వలనైన ఆగిపోకుండా ఆర్థిక సాయం అందించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లా యగ్నేశ్వర్ రెడ్డి , మద్దుల హరిప్రసాద్ , కల్లూరి రామకృష్ణ , బండ్ల సాంబశివరావు , బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ మాస్టర్ నూతన గృహ మహోత్సవంలో ఎమ్మెల్యే



పెదకూరపాడు, మేజర్న్యూస్: మం డల కేంద్రమైన పెదకూరపాడు గ్రామానికి చెందిన బెల్లంకొండ శివ శంకర్ (మాస్టర్) నూతన గృహప్రవేశం మహోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు నంబూరు శంకరరావు పాల్గొన్నారు . గృహాన్ని సందర్శించి శంకర్ మాస్టర్ కు అభినందనలు తెలియజేశారు. అదే సమయంలో విచ్చేసిన గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కావటి మనోహర్ నాయుడును ఆప్యాయంగా పలకరించి ముచ్చటించారు. ఇరు వురు నేతల కలయికతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారిం ది. అనంతరం గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తన ఆహ్వానం మేరకు విచ్చేసిన నాయ కులకు శంకర మాస్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, ఈదా సాంబిరెడ్డి, దర్శి వెంకటేశ్వరరావు, నూతలపాటి శివ, నంబూరు రఘు నాధరావు, నంబూ రు బాబురావు తదితర కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను నిండా ముంచిన జగన్మోహన్ రెడ్డి: గంటా గోపి



పెదకూరపాడు, మేజర్న్యూస్: పెదకూరపాడు మండల ంలోని 75 తాళ్లూరు గ్రామంలో పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో యూత్ జో డో బూత్ జో డో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంటా గోపి యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్షన్లకు ముందు జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి నిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కి నేడు నిండా ముంచారని అన్నారు గ్రూప్ వన్ గ్రూప్ టు నోటిఫికేషన్ కి సంబంధించి వయోపరిమితిని 42 నుండి 44 కి పెంచాలన్నారు వెంటనే మెగా డీఎస్సీ ని ప్రకటించాలని అన్నారు లేని పక్షంలో నిరుద్యోగుల ఆగ్రహానికి గురికా వాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు శివాజీ తిరుపతిరావు గోపి వినయ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### గురజాలలో పరిణామాలపై

# అధిష్టానం గుస్సా..!!

(మొదటి పేజీ తరువాయి)

టిడిపి పరిస్థితి ఎలా ఉన్నా... వైసీపీలో మాత్రం భిన్న రాగాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మధ్య ఇప్పటివరకు పరోక్ష పోరు నడుస్తోంది. గత కొంతకాలంగా ఇద్దరి మధ్య వచ్చిన పొరపొచ్చాలను అధిష్టానం సరిచేయాలని చూసినప్పటికీ అది సమసి పోలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గురజాల నియోజకవర్గం లో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికలు వంద రోజుల్లో జరగనున్న నేపథ్యంలో టికెట్ ఆశించేవారి దూకుడు ఎక్కువైంది. సహజంగా టిక్కెట్ల కోసం ఎవరైనా ఎదురు చూస్తారు. దీంతో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా గురజాల సీటును ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. సామాజిక సమీకరణలో భాగంగా భావనలో భాగంగా ఆయన సీటును ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

**మాచవరంలో జరిగిన సదస్సుపై ఆరా**

బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సభ విషయమై వైసిపి అధిష్టానం ఆరా తీసినట్లుగా సమాచారం అందుతుంది. తమ హక్కుల సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాల ఐక్యవేదికను ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా ఈ రెండేళ్ల నుంచి తిరుగుతున్నారు. ఎక్కడికక్కడ సమావేశం ఏర్పాటుచేసి నియామక పత్రాలు కూడా ఇచ్చారు. ఐక్యవేదికకు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి గౌరవ సలహాదారులుగా కొనసాగుతున్నారు. ఇది పార్టీలకతీతంగా ఏర్పాటు ఏర్పాటు చేశారు. బడుగు బలహీన వర్గాలు ఎవరు ఉన్నా వైసిపిలో ఉన్న వారి ఎక్కువగా ఉండటం విశేషం. ఇదిలా కొనసాగుతున్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జంగా కృష్ణమూర్తి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గం నుంచి ఈసారి నేనే బరిలో ఉంటాను మీరు కూడా సిద్ధం కడ్డని తమ క్యాడర్ కు చెప్పినట్లుగా సమాచారం. ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో అనేక అంశాలను పరిగణలోనికి తీసుకొని సీట్ల మార్పు ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇతరునం లో మాచవరం సదస్సు ఏర్పాటు చేయడం అందులో అనే అంశాలను జంగా కృష్ణమూర్తి ప్రస్తావించడం జరిగింది. నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత లేకుండా చేస్తున్నారని, ఒక వర్గంకి కొమ్ము కాస్తున్నారని పరోక్షంగా మహేష్ రెడ్డి పై విరుచుపడ్డారు. జింకల పాలెం చెందినకు తనకు జరిగిన అన్యాయాన్ని సభలో వివరించారు. కార్యకర్తలకే న్యాయం చేయకుండా పోతున్న నేతల వెంట ఎలా వెళ్లాలి అని ప్రశ్నించారు. ఇలా అనేక విధాలుగా ప్రసంగించారు.

**గురజాల పరిణామాలపై సజ్జల, ధనంజయ రెడ్డికి ఆదేశం**

గురజాల నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వ రాజకీయ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎమ్ఓ పనిచేస్తున్న ధనుంజయ రెడ్డికి అప్ప చెప్పినట్లుగా సమాచారం. రేపు మాపో సంబంధిత నేతలను పిలిపించి మాట్లాడనున్నట్లుగా సమాచారం .

**గురజాల, నరసరావుపేటలో మార్చే ప్రసక్తే లేదు**

నరసరావుపేట, గురజాల సిట్టింగ్ ఎమ్మెల్యేలు మార్చే ప్రసక్తి లేదని స్పష్టం చేసినట్లు సమాచారం అందుతుంది. ఇటీవల జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కొందరు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఎక్కడ ఎన్ని పరిణామాలు చోటు చేసుకున్న గురజాల నియోజకవర్గంలోఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేటలో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తప్పనిసరిగా పోటీ చేయనున్నట్లు, అధిష్టానం అధిష్టానం స్పష్టం చేసినట్లు సమాచారం అందుతుంది.

**మీ పని మీరు చేసుకోండి.. కాసు, గోపి రెడ్డిలకు అధిష్టానం సూచన**

నియోజకవర్గంలో మీ పనులు మీరు చూసుకోండి.. సిట్టింగ్ మారుస్తున్నారని వస్తున్న పుకార్ల నమ్మవద్దని, నియోజకవర్గాల్లో మీ పనులు మీరు చేసుకోవచ్చని అధిష్టానం తేల్చి చెప్పినట్లుగా సమాచారం అందుతోంది.

# ఉండవల్లి గ్రామంలో ఉద్రిక్తత..!

**అడ్డుకున్న అంగన్వాడీలు**

తాడేపల్లి మేజర్ న్యూస్ : అంగన్ వాడి టీచర్ల సమస్యలు తీరేవరకు తాళాలు తీయటానికి వీలులేదని వీఆర్వోని సచివాలయ సిబ్బందిని టిడిపి, జనసేన, సిపిఎం నాయకులతో పాటు స్థానిక గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్తులు భారీగా చేరటంతో విచక్షణ రహితంగా గ్రామస్తుల్ని తాడేపల్లి పోలీసులు లాగి వేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొని ఉంది. వివరాలు ఇలా ఉన్నాయి. జీతాలు ఇతర సమస్యలపై గత నాలుగు రోజులుగా అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. దీక్షలు నాలుగో రోజుకు చేరుకొనడంతో అంగన్వాడీలు తమ ఆందోళనలను ఉధృతం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి తాళాలు పగలగొట్టడానికి గ్రామ వి ఆర్ ఓ పోలీసుల సాయంతో అంగన్వాడి కార్యాలయం దగ్గరకు వెళ్లారు. తాళం పగలగొట్టి అంగన్వాడీ కార్యాలయం తెరవడానికి ప్రయత్నించారు. పోలీసుల చర్యతో ఉండవల్లి గ్రామస్తులు, అంగన్వాడీలు ఆందోళనను ఉదృతం చేశారు. అంగన్వాడీల సమస్యలు తిరిగే వరకు తాళాలు తెరవడానికి వీలు లేదని అంగన్వాడీలు పట్టుపట్టారు .పోలీసు చర్యలను అడ్డుకున్నారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# జనగణన జరిగితే.. చట్టసభలకు సామాన్యుడు

(మొదటి పేజీ తరువాయి)

నివ్వాలన్న డిమాండ్ బీసీ యువతలో రోజురోజుకు అధికమవుతోంది. డిమాండ్ తెరమీదకు వస్తుంది. జనాభాలో 60 శాతం ఓటర్లు ఉన్న క్రమంలో జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ సీట్లను కేటాయించాలన్న డిమాండ్ చేయాలని బిసీ సంఘాలు గత కొన్నేళ్ళుగా బీసీ నినదిస్తున్నాయి.

**1983 నుంచి విప్లవాత్మక మార్పులు:**

బడుగులకు రాజకీయ ప్రాధాన్యత 1983 నుంచే ప్రారంభమైంది.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాకతో రాజకీయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. పాలన వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకురావాలన్న భావనతో మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు. అప్పటి వరకు పోటీ చేయలేని పరిస్థితిలో ఉన్న బీసి వర్గాలకు మండల వ్యవస్థలో చోటు కల్పించి రాజకీయ బిక్ష పెట్టారు.బీసిలు కూడా రాజకీయంలో తమ స్థానాన్ని పధిలం చేసుకునే దిశగా అడుగులు వేశారు.ఈ నేపథ్యంలో రెండు దశాబ్దాలుగా రాజకీయాలలో వస్తున్న మార్పులు బీలకు రాజకీయ పదవులను దగ్గరకు చేర్చిందని చెప్పవచ్చు.రాజకీయాలు మార్పులు సంతరించుకుటున్న క్రమంలో బీసిల ప్రాధాన్యత అధికమయింది. రాజకీయ చైతన్యం వస్తున్న కమ్రంలో యువత ఆలోచనలో కూడా మార్పులు వచ్చాయి. ఈనేపథ్యంలో చట్ట సభలలో కూడా అధిక భాగం బీసీలు అడుగు పెట్టాలన్న యోచనలో ఉన్నారు. ఇదిలావుండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో అప్పటి వరకు వంటింటికే పరిమిత మైన మహిళలు రాజకీయ అరంగ్రేటం చేశారు. ఎంపిటీసీలు, జెడ్పిటీసిలు, ఎంపిపిలు, మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు తదితర పదవవులను అలంకరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1031 కోర్టు పరిధిలో కొన్ని ఉండగా, కొన్ని మున్సిపాలిటీ శివారు గ్రామాలను మున్సిపాలీటీలో విలీనం అయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లాల పునర్విభజన కారణంగా పల్నాడు జిల్లాలో సుమారు 527 గ్రామ పంచాయితీలు వచ్చాయి. వీటిలో 50శాతం బీసీలకు, అదే విధంగా మహిళకు రిజర్వేషన్ కారణంగా 265 పంచాయితీలు వచ్చాయి. అదే విధంగా 28 ఎంపిపిలు,28 జెడ్పిటీసీలు,8 మున్సఇపాలిటీలలో 4 బీసీలకు కేటాయింపు సుమారు 450 ఎంపిటీసీలు,220 మున్సిఫల్ కౌన్సిలర్లులో సగం వరకు రిజర్వేషన్ల పుణ్యమా అని పదవులు దక్కాయి.

**డబ్బు ఉన్న వ్యక్తులకే సీటు ఇస్తున్న పార్టీలు:**

బీసీలే పార్టీలకు వెన్నెముక అని చెపుతున్న సందర్భములో పార్టీలు వారిని ఎప్పుడూ పల్లకి మోసే బోయిలుగానే చూస్తున్నారన్న భావన వ్యక్తమవుతోంది.బీసీలకు స్థఆనిక సంస్థల పదవులు అప్పజెబుతోన్న పార్టీలు చట్ట సభలకు మాత్రం రానివ్వడంలేదన్న వాదన విన్పిస్తుంది. ఆధునిక రాజకీయంలో డబ్బే పద్రాన భూమిక పోషిస్తున్న తరుణంలో బీసిలకు సీట్లు ఇస్తే సీటు దక్కదన్న భావనలో పార్టీలు ఇతర సామాజిక వర్గాలకు సీట్లను కట్టబెడుతున్నాయి. ఈనేపథ్యంలో బీసిలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న సత్యాన్ని బిసి యువత గుర్తించింది. దీంతో చట్ట సభలకు దమాషా ప్రకారంగా సీట్లను కేటాయించాలని డామాండ్ చేస్తున్నారు.

**2024లో బీసీలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే:**

2019 ఎన్నికల్లో మిగిలిన పార్టీలకంటే అధికంగా బీసిలకు సీట్లిచ్చి వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారు. అత్యంత బీదవారిని పార్లమెంటుకు పంపిన ఘనత కూడా జగన్‌ఏ దక్కుతుంది. అనంతపురం జిల్లా హిందూపురం లోక్‌సభ స్థానానికి చిన్న బీసి సామాజిక వర్గం చెందిన సిఐ గోరంట్ల మాదవ్‌ను ఎంపిక చేసింది. అదే విధంగా అతి సామాన్య మైన ఎస్‌టి కుటుంబానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో పిఈటి టీచరుగా పనిచేస్తున్న గొట్టేటి మాధవి, చిన్న ఫోటో స్టూడియో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న తాటికొండకు చెందిన ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన నందిగం సురేష్‌ను పార్లమెంటుకు పింపిన వైనం బడుగు వర్గాలు జగన్‌కు జేజేలు పలుకాయి. అదే విధంగా పద్రాన పార్టీలైన టిడిపి,ఇతర పార్టీలు కూడా బడుగు వర్గాలు చట్ట సభలకు వెళే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న యువత:**

రాజకీయాలలో వచ్చిని అవకాశాన్ని చేజారకుండా బడుగు వర్గఆలకు చెందిన యువత సద్వినియోగం చేసుకుంటుంది.2001 నుంచి ప్రారంభమైన బీసీల రాజకీయ ప్రాధాన్యను 2007లో కూడా సద్వినియోగం చేసుకున్నారు. అదే విధంగా 2013, 2021లోకూడా అదే జోరును కొనసాగించింది. అయితే ఇదంతా స్థానిక సమరంలోనే సాగింది. ఇక నుంచి చట్ట సభలలో తమ వాణిని వినిపించాలన్న లక్ష్యంతో బీసీ యువత పోటీ చేసేందుకు ఉవ్విళ్ళూరుతోంది. ఇప్పటికే అనేక అంశాలలో నాయకత్వ లక్షణాలను చూపిస్తున్న బీసి యువత ఇక చట్ట సభలకు ఎలా వెళ్ళాలన్న కోణంలో నిశితంగా గమనిస్తున్నట్లు తెలుస్తుంది. కాగా రానున్న 2024 ఎన్నికల్లో బీసీలకు దమాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపి సీట్లు ఇవ్వాలన్న డిమాండును పార్టీల ముందుకు తీసుకొచ్చుఏ అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.



# సమస్యల సెగ్మెంట్లపై.. వైసిపి అధిష్టానం ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

విభేదాలపై దృష్టి సారించింది. ఈమేరకు సమస్యాత్మక, అత్యంత సమశ్యాత్మక నియోజక వర్గాలపై ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తుంది. ముఖ్యంగా రాజధాని జిల్లా పరిధిలో ఉన్న పల్నాడుపై దృష్టి పెట్టింది. పల్నాడు జిల్లాలో ఉన్న 7 అసెంబ్లీ నియోజవర్గాలలో నెలకొన్న పరిస్థితులు, నేతల మధ్య ఉన్న అభిప్రాయ బేదాలు, అవి ఎందుకు వచ్చాయి, ఎవరి వల్ల వచ్చాయి, తప్పు ఎవరిది అనే కోణంలో ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది.. ఈ పరిణామాల కారణంగా పార్టీ ఏమేరకు దెబ్బతిన్నది..అనే అంశాలపైకూడా ఆరా తీసినట్లు తెలుసోంది. జరిగిన నష్టం..జరిగింది. ఇక నుంచి ఏం చేయాలి అన్న కోణంలో అధిష్టానం చికిత్స మొదలు పెట్టింది. అనేక అంశాలపై అభిప్రాయ బేధాలు ఉన్న నేపథ్యంలో వారిని ఏ విధంగా సముదాయించాలన్న విషయంలో ఎక్కడ సమస్యలేకుండా చూసేందుకు పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జి, ట్రబుల్ షూటర్‌గా పేరున్న సజ్జల రామకృష్ణారెడ్డి, సిఎంవో కార్యాలయంలో ఉన్న ధనుంజయరెడ్డిని నియమించినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే గడపగడప కార్యక్రమం ద్వార నేతల ఫర్‌ఫార్మెన్సును తెలుసుకున్న అధిష్టానం, అక్కడ నెలకొన్న వివాదాలు,పార్టీలో నెలకొన్న అంతర్ఘత రగడపై తెలుసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే నియోజకవర్గాలలో పార్టీ పరిస్థితిని ఐ ప్యాక్ ద్వార తెలుసుకున్న అధిష్టానం, అక్కడ విబేధాలను కూడా తెలుసుకున్నట్లు సమాచారం. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ప్రత్యర్ధి పార్టీల బలాన్ని,బలహీనతలను పరిగణలోకి తీసుకున్న వైసిపి అధిష్టానం ఎన్నికల లోగా పార్టీని బలోపేతం చేసేందుకు అడుగులు వేయాలని నిర్ధేశించుకున్నట్లుగా సమాచారం.ఇదిలావుండగా, ఎమ్మెల్యేల గ్రాఫ్ పెంచుకోవాలంటే ఒక వైపు గడపగడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే..మరో వైపు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుంది.జనవరి నుంచి అన్నీ కార్యక్రమాలును ఎమ్మెల్యే పర్యవేక్షణలో జరగాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలుస్తోంది. రెండు రోజులు క్రితం పార్టీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి నిర్వహించన సమీక్షలో అనేక అంశాలపై ఎమ్మెల్యేలకు దిశా నిర్ధేశం చేశారు. అనుకూలత లేని నియోజక వర్గాలలో వారిని కొనసాగించిడం కుదరదని తేల్చి చెప్పిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు దిశ మార్చుకోవాల్సి ఉంది.

**సీనియర్లకు బుజ్జగింపులు, పదవుల హామీలు..?**

తప్పు ఎవరిదైనప్పటికీ రానున్న ఎన్నికల్లో క్రియాశీలంగా వ్యవహరించే విధంగా అందరిని కలుపుకుని పోవాలన్న సంకేతాలను అధిష్టానం సూచించిన నేపథ్యంమే కాకుండా పార్టీ కూడా మళ్ళీ అధికారంలోకి వస్తే వారికి సముచిత స్థానం ఇవ్వాలన్న భావనకు వచ్చినట్లు సమాచారం అందుతోంది. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ఈ సమస్య ఉన్నట్లు ఐ ప్యాక్ నిర్ధారించినట్లు తెలుసోంది. అయితే ఇప్పటికే ఈ కొన్నింటికి సంబంధించిన అన్నీ వివరాలను ఐ ప్యాక్ టీం ద్వార తెలుసుకున్న అధిష్టానం కాయకల్ప చికిత్స చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలుసోంది. కాగా, పైన పేర్కొన్న నియోజకరవర్గాలలోని గురజాల నియోజకవర్గంలో జరుగతున్న పరిణామాలు కూడా అధిష్టానానికి చికాకు పుట్టిస్తున్నట్లు భావిస్తున్నారు.

**ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా సెగ్మెంట్లు బలోపేతం:**

2024 ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోగా అసెంబ్లీ సెగ్మెంట్లను బలేపేతం చేయడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని అధిష్టానం దిశా నిర్ధేశం చేసినట్లు సమాచారం అందుతోంది. ఈలోగా నియోజవర్గంలోని అన్నీ సమస్యలను పరిగణలోకి తీసుకుని ఎక్కడ ఏమి చేస్తే విబేదాలు సమసి పోతాయో తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చూడాలని కూడా సూచించినట్లు తెలుసోంది. పార్టీకి చేటు తెచ్చేవారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని కూడా అధిష్టానం సూచించినట్లు తెలుసుంది. మొత్తం మీద వైసిపి అధిష్టానం పల్నాడులోని ఏడు నియోజకవర్గాలలో ఉన్న సమస్యలపై కాయకల్ప చికిత్సకు దిగినట్లుగా తెలుసోంది.

## ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్

# విజేతలకు బహుమతులు ప్రదానం




పెదకూరపాడు మేజర్‌న్యూస్: అమరావతిలో జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ – 2023 విజేతలకు పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు బహుమతుల ప్రదానం చేశారు. అమరావతిలో షిటో ర్యూ ఇంటర్నేషనల్ కరాటే డో అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో వరుసగా రెండో ఏడాది ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. అమరావతి లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఆవరణలో జరిగగిన ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

## మహబూబ్ సుభాని జండా వార్షికోత్సవానికి

# జ్ఞానేశ్వర ఫౌండేషన్ విరాళం



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని లింగంగుంట్ల గ్రామంలోని ఉన్న మహబూబ్ సుభాని జెండా నాలుగో వార్షికోత్సవం సందర్భంగా జరిగే అన్నదాన కార్యక్రమానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆదివారం విరాళం అందజేసింది. ఆ సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, పేద పిల్లల చదువుకు ఫౌండే5 ద్వారా ఆర్థిక సాయం చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలి , సుభాని , బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట నియోజకవర్గంలో

# వైసీపీకి షాక్



నరసరావుపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు సమక్షంలో వైసీపీ నుంచి దాదాపు 100 కుటుంబాలు టిడిపిలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 500 కుటుంబాలు టిడిపిలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం పట్ల వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు.

# గోశాల ప్రారంభం



నరసరావుపేట, మేజర్ న్యూస్ : నరసరావుపేట పట్టణంలోని స్థానిక సత్తెనపల్లి రోడ్డులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గోసంరక్షణ సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం ఆవుల సత్రంలో నూతన గా నిర్మించిన రేకుల షెడ్డు, గోశాలను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోసంరక్షణ సంఘం కమిటీ సభ్యులు మరియు దాతలు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఫలాలు అందరికి అందాలి: సి.ఐ శరత్ బాబు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని స్థానిక స్వామి వివేకానంద ఆశ్రమం నందు ఆదివారం గురజాల డివిజన్ యస్సీ, యస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు, మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన యస్సీ, యస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటి అవగాహన సదస్సుకు సాంఘిక సంక్షేమ అధికారిణి టి.వి. సుజాత కుమారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సి.ఐ శరత్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రజలకు సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రాథమిక హక్కుల పట్ల, రాజ్యాంగం కల్పించిన విధుల పట్ల సమాజంలో అవగాహన సదస్సులు తహశీల్దారు వారు, పోలీసు వారు సమిష్టిగా సివిల్ రైట్స్ డే" ను నిర్వహించవలెనని, నిజమైన యస్సీ, యస్టీ కేసులు సత్వరం న్యాయం జరిగేటట్లు చూడాలని యస్సీ, యస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమీటికి సూచించారు. పల్నాడు జిల్లా యస్సీ, యస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటి అధ్యక్షులు పౌల్ యేసు మాట్లాడుతూ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ వారు విద్యార్థులు డ్రాపౌట్స్ కాకుండా, విద్య యొక్క ఆవశ్యకత యస్సీ, యస్టీ కాలనీలో అవగాహన కల్పించవలెనని తెలిపియపరచినారు. ఏ.యస్.డబ్ల్యు.ఓ సుజాత కుమారి మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత వివరించి యస్సీ, యస్టీలకు న్యాయపరంగా అందవలసిన సాంఘిక సంక్షేమ పథకాల గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో యస్సీ, యస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.కుమారి, పిడుగురాళ్ళ మున్సిపల్ వైస్ చైర్మన్ కె. ముక్కటి, యస్సీ, యస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటి సభ్యులు, మెట్టు గోవింద రెడ్డి పరిమి బాబు. చిలకా వెంకటరత్నం, కొమ్ము వెంకటేశ్వర్లు, ఆర్ సురేష్, శారద, డి. సైదారాజు, జి. కిరిటి రెడ్డి. హెచ్. డబ్ల్యు. ఓ.లు, బేగ్, గోపాల్ నాయక్, సుమని తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పెద్దలతో మంతనాలు జరుగుతున్న మల్లెల రాజేష్ నాయుడు





చిలకలూరిపేట , మేజర్‌న్యూస్: పుట్ట కోట గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలను చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మల్లెల రాజేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మల్లెల రాజేష్ నాయుడు కి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ఉపసర్పంచి మానం సాంబయ్య, మాజీ సర్పంచి పల్నాటి పెద్ద గురవయ్య, వార్డు మెంబర్ పదేటి వెంకటేశ్వర్లు,కాకర్లపూడి అంకారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్లా ను, కౌన్సిలర్లను వార్డు ప్రెసిడెంట్లను కలిసి రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు కష్టపడి పని చేయాలని మీ ముందుకు మీ తమ్ముడు గా వచ్చానని మల్లెల రాజేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, గుంజి వీరాంజనేయులు, పి.బుల్లబ్బాయి తదితరులు రాజేష్ నాయుడు వెంట ఉన్నారు.

# యడ్లపాడు మండలం కొండవీడు గ్రామంలోని సెవెన్త్ డే చర్చిలో ప్రత్యేక ప్రార్థన





చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఎడ్లపాడు మండలం కొండవీడు గ్రామంలోని ఎస్సీ కాలనీలోని సెవెన్త్ డే చర్చిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జి మల్లెల రాజేష్ నాయుడు గారు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి పెద్దలు కాలనీవాసులు మల్లెల రాజేష్ నాయుడు గారికి ఘన స్వాగతం పలికారు. ప్రార్థనల అనంతరం రాజేష్ నాయుడు గారు పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. సర్పంచి జాకీర్ హుస్సేన్ బొప్పు డి రోశయ్య అయినాల్ల చిన్నోడు, కట్టా సోమ య్య, యంద్రపల్లి వీరయ్య, నందికోలు రామ కృష్ణ, ఎంద్రపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులుగా జగ్గయ్య, నాగిరెడ్డి నియామకం



నరసరావుపేట,మేజర్‌న్యూస్: రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడిగా రొంపిచర్లకు చెందిన పులుకూరి జగ్గయ్య,ప్రధాన కార్యదర్శిగా అన్నవరప్పాడు గ్రామానికి చెందిన పల్లెల నాగిరెడ్డి నియమితులయ్యా రు.ఈ మేరకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి వారిని నియమిస్తూ ఆదివారం ప్రకటన జారీ చేశారు.నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేరకు వారిని నియమిం చినట్లు టీడీపీ నాయకులు తెలి పారు.మండల టీడీపీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన జగ్గయ్య, నాగిరెడ్డిలను పలువురు టీడీపీ నాయకులు అభినందించారు. మండలంలో టీడీపీని బలోపేతం చేసి,రాబోయే ఎన్నికలలో నియోజకవర్గ టీడీపీ ఇన్–చార్జ్ అరవింద బాబు గెలిచేందుకు కృషి చేస్తామని మండల టీడీపీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు జగ్గయ్య, నాగిరెడ్డి తెలిపారు.తమ నియామకానికి సహకరించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉక్కు సత్యాగ్రహం సినిమా బస్సు ప్రదర్శన



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా న్యాయం చేయాలని కోరుతూ నిర్వాసితులు నిర్వహించే ఉద్యమంలో భాగంగా ఉక్కు సత్యాగ్రహం సినిమా బస్సు ప్రదర్శన నిర్వహించారు. ఈ సినిమాకి పల్నాటి ముద్దుబిడ్డ, జనంస్టార్ పి.సత్యారెడ్డి కథా నాయకుడుగా నటించిన ఈ సినిమాకి నిర్మాత, స్క్రీన్ ప్లే డైరెక్షన్లో నిర్మించిన ఈ చిత్రంలో ప్రజాకవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం, అదేవిధంగా గాజువాక కండక్టర్, పల్సర్ బైక్ ఝాన్సీ కథానాయక నటించిన ఈ చిత్రంలో స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులు,కార్మికులు, స్టీల్ ప్లాంట్లో పనిచేసే అన్ని యూనియన్లు కలిసి నటించిన ఈ సినిమా అతి త్వరలో రిలీజ్ అవుతున్నది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా చిత్రం యూనిట్ తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రచారంలో భాగంగా ఈరోజు పిడుగురాళ్ల పట్టణంలోనే జై లక్ష్మి థియేటర్ దగ్గరకు రావటం జరిగింది. ఈ సినిమానే ప్రజలందరూ చూసి ఆదరించాలని చిత్ర యూనిట్ సభ్యులు కోరుచున్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన నీలేశ్వరపాలెం వాసులు

### ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్న 15 కుటుంబాలు



పెదకూరపాడు మేజర్న్యూస్: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమం ఎంతోమందిని వైఎస్సార్సీపీ వైపు అడుగులు వేయిస్తున్నాయి. అచ్చంపేట మండలం నీలేశ్వరపాలెం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరాయి. క్రోసూరులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. వైఎస్సార్సీపీలె చేరిన వారిలో బాలస్వామి, నరేష్, శ్రీను, అప్పయ్య, అమరయ్య, వీరయ్య, వెంకటేష్, వెంకట్రావు, రోశయ్య నరసింహారావు, పెద్ద కోటయ్య, శ్రీరాములు తదితరులున్నారు.

# లంకన్న ఒరుగుతో... కల్లి తోరణాలపై ఒరిగిన కొణతాలు

## రసవత్తంగా ముగిసిన కారంపూడి వీరారాధన ఉత్సవాలు



కారంపూడి, మేజర్న్యూస్: పల్నాటి వీరారాధన ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు కల్లిపాడు ఘనంగా జరిగింది. శనివారం రాష్ట్ర నలు మూలల నుండి వచ్చిన వీరాచార వంతులు తమ దైవాలను పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఆనాడు పల్నాటి యుద్ధంలో భీకర పోరు జరిగింది. యుద్ధంలో అనేక మంది మృతి చెందారు. మృతుల్లో 66 మంది వీర సైనికులు మృతి చెందారు. వారిని స్మరించుకోవడానికి బ్రహ్మనాయుడు యుద్ధంలో తమకు అపజయం కలిగిందని 66 మంది మృత వీరులకు ప్రతి ఏటా స్మరించుకునే విధంగా వీరారాధన ఉత్సవాలు జరుపుకోవాలని పిడుగు వంశానికి చెందిన వారిని పీఠాధిపతిగా ఏర్పాటుచేసి బ్రహ్మ నాయుడు గుత్తికొండ బిలంలోనికి తపస్సుకు వెళ్లాడు. ఉత్సవాలలో దైవాలు పట్టణంలో గ్రామోత్సవం జరిపి పోతురాజు గుట్ట వద్ద ఉన్న కల్లితంగెడ మండపల పై ఓరుగు తాయి. దీంతో వీరాచారవంతులు తమ ఆయుధాలు (కొనతములు) నాగులేరు (గంగదారి మడుగు) స్నానం చేయించి తిరుగు ప్రయాణం పడతారు. దీంతో పల్నాటి వీరరాధనా ఉత్సవాలు ముగిశాయి. తమ ఆచారం కొనసా గించుకునేందుకు తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ ప్రాంతాల నుండి వీరాచారవంతులు, పిన్నపెద్దలు, కన్నమనిడులు తమ మొక్కుబడులను వీర్ల దేవాలయం, చెన్నకేశవ దేవాలయం, వీర్ల అంకమ్మ దేవాలయంలో మొక్కుబడులు చెల్లించుకునేందుకు వీరాచారవంతులు ఉత్సవాలకు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఏదిఏమైనా పల్నాటి ఉత్సవాలు ఎంతో వైభవంగా 5రోజుల పాటు కొనసాగాయి. ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గురజాల డిఎస్పి ఆదేశాల మేరకు కారంపూడి సి.ఐ దార్ల. జయకుమర్ ఆధ్వర్యంలో కారంపూడి ఎస్.ఐ ఎం. రామాంజనేయులు పతిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. గురజాల, మాచర్ల, రెంటచింతల, దుర్గి, దాచేపల్లి మండలల నుంచి పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. తిరునాళ్లలో ఎక్కడ కూడా అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ విశేషంగా కృషి చేసింది ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కారంపూడి పంచాయతీ కార్యదర్శి కాసిన్య నాయక్ ఐదు రోజుల పాటు పారిశుధ్య కార్యక్రమలు నిర్వహించటమే కాకుండా వీర్ల దేవాలయ ఆవరణలో ఆచారవంతులు భక్తులకు అన్ని వసతులు కల్పించటంలో విశేషంగా కృషి చేశారు. తిరునాళ్ల సందర్భంగా కారంపూడి విచ్చేసిన వీఐపి లకు తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ప్రోటోకాల్ పాటించి వారికి అన్ని వసతులు సమకూర్చారు. ఏదిఏమైనా పల్నాటి విరచారా ఉత్సవాలు మాత్రం 5 రోజుల పాటు ఘనంగా నిర్వహించడంలో పల్నాడు విరచారపీఠం పాత్ర ఎంతో ముఖ్యమైనది అని చెప్పవచ్చు.

## ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శనీయం

### ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు మేజర్న్యూస్ : అచ్చంపేట మండలం వేల్పూరు గ్రామంలో ఈరోజు జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు హాజరై, ఏసుక్రీస్తు చూపించిన శాంతి, ప్రేమ, కరుణ, దయ మార్గం ఈనాటి మానవాళికి ఆదర్శనీయమని, ఆయన బోధనలు ఆచరిస్తే ప్రపంచ శాంతి వర్ధిల్లుతుందని అన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిఖా రాజారావు, పాస్టర్ బాలస్వామిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సెమీ క్రిస్మస్ కేకును కట్ చేశారు. పెద్ద ఎత్తున పేదలకు రగ్గులు పంచిపెట్టారు.

## పల్నాడులోని నల్లమల అడవుల్లో విరబూసిన 'జాజి'

### సాక్షి ఎక్సలెంట్ అవార్డు గ్రహీతకు అభినందనల వెల్లువ
### ప్రకృతిపై మమకారమే పర్యావరణవేత్తనయ్యి
### ఇప్పటికే పలు జాతీయ అవార్డులు స్వీకరణ



కారంపూడి, మేజర్న్యూస్: పల్నాడులోని అటవీ ప్రాంతంలో వ్యర్థం ఏరిపాయడమేటమే దినచరిగా సాగిన ఓ యువకుడికి...ప్రకృతి పై ఏర్పడిన మమకారమే... ఆ యువకుడిని పర్యావరణ వేత్తగా నిలిపింది. వివరాల్లోకెళ్తే పల్నాడు జిల్లా మండల కేంద్రమైన కారంపూడి కి చెందిన కొమెర అంకారావు అలియాస్ జాజికి పర్యావరణంలో అడవుల అభివృద్ధికి, అడవుల్లో ప్లాస్టిక్ తదితర వ్యర్థాల నివారణకు, వన్య ప్రాణుల పరిరక్షణకు ఇతోధికంగా చేస్తున్న కృషికి గాను ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్మెంట్ కన్జర్వేషన్ ఇండి విద్యువల్ అవార్డుతో సాక్షి సత్కరించింది. ఇటీవల హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, అదేవిధంగా ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి చేతుల మీదుగా ఈ వార్డును స్వీకరించడం జరిగిందని కొమర జాజి పేర్కొన్నారు. ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. సుచిర్ ఇండియా వారు సంకల్ప తార అవార్డును, దయానంద సరస్వతి సంస్థ వారి నుంచి వృక్షమిత్ర పురస్కారం, తమిళనాడు రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్లను జాజిని వరించాయి. ఈ పనులు చేస్తే తనకు అవార్డులు వస్తాయని తెలియదని అవార్డులు కోసం పనులు చేయడం లేదని ప్రకృతి, వన్యప్రాణులపై ఉన్న మక్కువతోనే గత కొన్ని సంవత్సరాలుగా నిరాటంకంగా తన దినచర్య కార్యకలాపాలుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. పల్నాటి ప్రాంతానికి ఓ మంచి గుర్తింపును జాతీయ అంతర్జాతీయస్థాయిలో పర్యావరణంలో తీసుకొని వస్తున్న జాజికి పలువురు జిల్లా ఉన్నతాధికా రులు, ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు, పర్యావరణ వేత్తలు, వన్యప్రాణి ప్రేమికులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కొందరు పర్యావరణవేత్తలు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని నల్లమల అడవుల్లో విరబూసిన 'జాజి ' మన కొమెర అంకారావు కావడం విశేషమని పేర్కొంటున్నారు.

## పెన్షనర్స్ని సన్మానించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ అసోసియేషన్,చిలకలూరిపేట యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పెన్షనర్స్ హౌస్ లో 75 సంవత్సరాల నిండిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ కి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని 75 సంవత్సరాలు నిండిన పలువురు పెన్షనర్స్ని సన్మానించారు. ఈసందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన నాటి నుండి ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. వీరు అందించిన సేవల వలనే సమాజం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. వీరి ద్వారా ఎంతో మంది ప్రయోజకులయ్యారన్నారు. అలాగే వీరు ప్రతి రోజు యోగా, వ్యాయామం, వాకింగ్ తప్పకుండా చేయాలని దానివలన ఆరోగ్య కరమైన జీవితాన్ని పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో లంకా రఘురామిరెడ్డి, లంకా ఆదినారాయణరెడ్డి, కనుమూరి జాషువా, కందిమళ్ళ మురళీధర్, వెంకటప్ప, పేర్ల అంజయ్య, రత్నారెడ్డి, కోటి సుబ్బారావు, దీక్షితులు తదితరులున్నారు.

## సాతులూరులో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం



నాదెండ్ల, మేజర్న్యూస్: మండల కేంద్రమైన సాతులూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని బీసీ కాలనీ లో ఇంటింటికి తిరుగుతూ సువర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆడబిడ్డ నిధ, 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి నెలకు రూ1500, తల్లికి వందనం ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15000 దీపం ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు స్త్రీలకు బస్సు ప్రయాణం ఉచితం తదితర పథకాలను వివరించారు. ఈ సందర్భముగా సత్యనారాయణ మాట్లాడుతూ బాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం గ్రామ తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్



## ఇటీవల మరణించిన నోబెల్ పురస్కార గ్రహీత, అమెరికా మాజీ విదేశాంగ మంత్రి ఎవరు?

**1. ప్రపంచ మత్స్య దినోత్సవం 2023 యొక్క ఇతివృత్తం?**
1.సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఫిషరీస్ అండ్ అగ్రికల్చర్
2.సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఫిషరీస్ అండ్ ఆక్వా కల్చర్
3. సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఆక్వా కల్చర్ అండ్ ఫిషరీస్
4. సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఆక్వా కల్చర్ అండ్ అగ్రికల్చర్

**2. గ్లోబల్ ఫిషరీస్ కాన్ఫరెన్స్ 2023ను ఇటీవల ఏ రాష్ట్రంలో నిర్వహించారు?**
1. గోవా 2. గుజరాత్ 3. కేరళ 4. తమిళనాడు

**3. ప్రతిష్టాత్మక మిస్ యూనివర్స్ 2023 పోటీలలో రెండవ రన్నరప్‌గా నిలిచిన వారు ఎవరు?**
1. షేన్నిస్పాలసియోస్ 2. అంటోనియా ఫిర్సిల్డ్
3. మెరయా విల్సన్ 4. శ్వేతా సర్దా

**4. సప్త జ్యోతిర్లింగ యాత్రకు భారత గౌరవ రైలును ఆంధ్రప్రదేశ్ నుంచి తొలిసారిగా విజయవాడలో 2023 సంవత్సరం ఏ తేదీన ప్రారంభించారు?**
1. నవంబర్ 18 2. నవంబర్ 19
3. నవంబర్ 20 4. నవంబర్ 21

**5. దేశంలో అతిపెద్ద టైగర్ రిజర్వాయర్ ను మధ్యప్రదేశ్ లో ఎన్ని చదరపు కిలోమీటర్లు విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్నారు?**
1. 2,300 చ. కిమీ 2. 2,345 చకిమీ
3. 2,400 చకిమీ 4. 2,375 చకిమీ

**6. 54 వ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అఫ్ ఇండియా లో ఉత్తమ చిత్రంగా గోల్డెన్ పీకాక్ పురస్కారం పొందిన ఎండ్‌లెస్ బోర్డర్స్ ఏ దేశానికి చెందిన చిత్రం?**
1. జపాన్ 2. జర్మనీ 3. అమెరికా 4. ఇండియా

**7. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో ప్రతిష్టాత్మకమైన భాస్కర అవార్డును ఇటీవల ఎస్ఆర్ఎమ్ వీసీ మనోజ్ కుమార్ కు అందించడం జరిగింది ఈ జాతీయస్థాయి సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
1. పూణే 2. ఢిల్లీ 3. బెంగళూరు 4. హైదరాబాద్

**8. ప్రధానమంత్రి "జన్ జాతి ఆదివాసి న్యాయమహా అభియాన్" ద్వారా ఐదు సంవత్సరాల పాటు ఉచిత ఆహార ధాన్యాలను ఎన్ని కోట్ల మందికి పంపిణీ చేస్తారు?**
1. 81.30 కోట్లు 2. 81.35 కోట్లు
3. 80.35 కోట్లు 4. 80.45 కోట్లు

**9. ఇటీవల మరణించినటువంటి నోబెల్ పురస్కార గ్రహీత, అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్(100) కు సంబంధించి సరైన అంశం?**
1)అమెరికా చరిత్రలో అత్యంత ప్రభావిత విదేశాంగ మంత్రిగా కిసింజర్ పేరు గడించారు.
2)1970 దశకంలో అమెరికా విదేశాంగ విధానానికి పర్యాయ పదంగా నిలిచారు.
3)వియత్నాం యుద్ధం ముగింపు పలకడంలో సహాయపడినందుకు 1973లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి లభించింది.
4) పైవన్నీ సరైనవి

**10.ఇటీవల మరణించిన CPM లోకసభ సభ్యుడు బాసుదేవ్ ఆచార్యకు సంబంధించి సరికాని అంశం?**
1.1942 జూలై 12న పశ్చిమబెంగాల్లో జన్మించారు
2.1980-2012 వరకు MP గా బాధ్యతలు నిర్వహించారు
3. ఉపాధ్యాయ వృత్తి నుంచి కార్మిక ఉద్యమంలో రాజకీయాలకు ప్రవేశించారు
4. సిపిఎం పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా పనిచేశారు
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,4 మాత్రమే 4. 2,4 మాత్రమే

**11. గిరిజనుల అభివృద్ధి కోసం PVTG పథకాన్ని భారత ప్రధానమంత్రి జార్ఖండ్ రాష్ట్రంలో ప్రారంభించారు ఈ కార్యక్రమం ద్వారా ఎన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో గిరిజన తెగలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతాయి?**
1. 17 రాష్ట్రాలు, 225 జిల్లాలు
2. 20 రాష్ట్రాలు, 220 జిల్లాలు
3. 18 రాష్ట్రాలు,220 జిల్లాలు
4. 220జిల్లాలు, 22 రాష్ట్రాలు

**12. బాలల దినోత్సవానికి సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. ప్రపంచంలో చైనా సింగపూర్ డెన్మార్క్ దేశాలు విజయవంతమైన విద్యా వ్యవస్థను కలిగి ఉన్నాయి
2. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా కాకుండా విషయాల వారీగా బోధించే పద్ధతిని సింగపూర్ ప్రవేశపెట్టింది
3. NEP-2020 కోసం కస్తూరి రంగన్ కమిటీని కేంద్రం నియమించడం జరిగింది
4. ఇండియా 2009లో మాత్రమే PISF పరీక్షలో పాల్గొని 74 దేశాల సరసన 72వ స్థానంలో నిలిచింది
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,3 మాత్రమే 4. పైవన్నీసరికానివి

**13. ఇటీవల మధ్యప్రదేశ్ ఎలక్షన్ బ్రాండ్ అంబాసిడర్ గా నియమితులైనటువంటి నర్మదియా ఈక్రింది వాటిలో ఏతెగకు చెందినవారు?**
1. గోండు 2. చెంచు 3. సవర 4. ఏదికాదు

**14. 31 MQ -9B రిపర్డ్రోన్లను భారత్ కు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు ఇటీవల ఏ దేశ రక్షణ మంత్రి పేర్కొన్నారు?**
1. రష్యా 2. ఇజ్రాయిల్ 3. అమెరికా 4. ఫ్రాన్స్.

**15. UNICEF ప్రకారం ప్రతి ముగ్గురు చిన్నారి పెళ్లి కూతుర్లలో ఒకరు భారత్‌కు చెందిన వారుకలరు అని పేర్కొనడం జరిగింది. భారత్‌కు సంబంధించి ఏ రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి?**
1. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్
2. మహారాష్ట్ర, కర్ణాటక 3. రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్
4. మధ్యప్రదేశ్, అస్సాం

**16. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యంలో ( SDG-4) భాగంగా ఏ సంవత్సరం నాటికి అందరికీ నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది?**
1. 2030 2. 2035 3. 2040 4. 2045

**17. టైమ్స్ హైయర్ ఎడ్యుకేషన్ 2024 సంవత్సరం కోసం ప్రచురించిన 600 అత్యుత్తమ ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల జాబితాలో మన దేశం నుండి ప్రముఖమైన ఎన్ని విశ్వవిద్యాలయాలు ఈ జాబితాలో చోటు సంపాదించాయి?**
1. 4 2. 5 3. 6 4. 7

**18. మనదేశంలో ఏ సంవత్సరం నాటికి బాల్య వివాహాలను రూపుమాపాలి అంటే పటిష్టమైన కృషి చేయాలి అని UNICEF ప్రకటించడం జరిగింది?**
1. 2030 2. 2035 3. 2040 4. 2045

**19. సినిమాలో వినియోగించే ఫేషియల్ రి యానిమేషన్ గా పిలిచే వీడియో రీరైటింగ్ ప్రోగ్రామ్ ను ఏ సంవత్సరంలో అందుబాటులోకి తీసుకురావడం జరిగింది?**
1. 1990 2. 1994 3. 1997 4. 2002

**20. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**
1. 2030 నాటికి సుగంధ ద్రవ్యాల ఎగుమతి విలువ 80 వేల కోట్లకు చేరుకుంటుందని అంచనా.
2. మన దేశం నుండి ఉత్పత్తి అవుతున్న సుగంధ సుగంధ ద్రవ్యాలలో 20 శాతం విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.
3. మన దేశంలో ప్రస్తుతం 1.03 కోట్ల టన్నుల మేరకు సుగంధ ద్రవ్యాలు ఉత్పత్తి జరుగుతుంది
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ

**21. ఇటీవల మరణించినటువంటి RBI మాజీ గవర్నర్ వెంకటరమణన్‌కు సంబంధించి సరికాని అంశం?**
1.1989-92 మధ్య ఆర్.బి.ఐ గవర్నర్ గా పని చేశారు
2. 1985-90 మధ్య ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేయడం జరిగింది
3. 1931 లో తమిళనాడు రాష్ట్రంలో జన్మించారు
4.92సంవత్సరాల వయసులో ఈయన మరణించారు
1. 1,3 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,2 మాత్రమే 4. 3,4 మాత్రమే

**22. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ విడుదల చేసినటువంటి ముసాయిదా బిల్లుకు సంబంధించి సరికాని అంశం?**
1. ఒక చైర్మన్, 14 మంది ఎక్స్అఫీషియో సభ్యులు, 13 మంది తాత్కాలిక సభ్యులు ఉంటారు
2. ఫార్మసీ అక్ట్ 1948 ను రద్దుచేసి ప్రస్తుతం ఉన్న ఫార్మసీ కౌన్సిల్ అఫ్ ఇండియా స్థానంలో జాతీయ ఫార్మసీ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు
3. జాతీయ ఫార్మసీ 2023 బిల్లును త్వరలో ఏర్పాటు చేయనున్నారు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీసరైనవి

**23. మనోహర్పారికర్ యువ శాస్త్రవేత్త అవార్డుకు ఇటీవల ఎవరు ఎంపికయ్యారు?**
1. ఇస్రోచైర్మన్ సోమనాథ్ 2. డా. మాధవరాజ్
3. డా.ప్రమోద్కుమార్ 4. వీరముత్తువెల్

**24. ప్రతిష్ఠాత్మక మిస్ యూనివర్స్ 2023 పోటీలలో రెండో రన్నరప్ గా నిలిచినటువంటి మేరయావిల్సన్ ఏ దేశానికి చెందినవారు?**
1. అమెరికా 2. ఆస్ట్రేలియా
3. అర్జెంటీనా 4. అఫ్ఘనిస్తాన్

**25. ఇస్రో చేపట్టనున్న చంద్రయాన్-4 కు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. చంద్రయాన్-4 ప్రాజెక్ట్‌లో చంద్రుని ఉపరితలం పైన 80 డిగ్రీల దక్షిణ అక్షాంశం వద్ద ల్యాండర్ దిగుతుంది
2. చంద్రయాన్- 3 లోని ల్యాండర్ దక్షిణ ధ్రువం పై సుమారు 75 డిగ్రీల దక్షిణ అక్షాంశం వద్ద దిగింది
3. చంద్రయాన్ 4 ప్రాజెక్టు గురించి స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ మాధవ రాజు పూణేలో వివరించారు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ

**26. నీతి అయోగ్ గ్రోత్ హబ్ ప్రాంతీయ సదస్సుకు సంబంధించి సరికాని అంశం?**
1. నవంబర్ 20న ఈ సదస్సును విశాఖపట్నంలో నిర్వహించడం జరిగింది
2. 2030, 2047 నాటికి దేశంలో 20 నగరాలను అత్యుత్తమ నగరాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు
3. 2035 నాటికి 20 నగరాలను గ్రోత్ హబ్లుగా తీర్చిదిద్దాలని పేర్కొనడం జరిగింది
4. నీతి అయోగ్‌ప్రత్యేక కార్యదర్శి రీతు పాల్గొన్నారు
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,2,3 మాత్రమే 4. 2,3,4 మాత్రమే

**27. ఇటీవల అర్జెంటీనా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జేవియర్మిలీ పొందిన ఓట్ల శాతం?**
1. 55.77% 2. 55.7%
3. 55.57% 4. 55.9%

**28. 2023 ప్రపంచ మత్స్య దినోత్సవం యొక్క థీమ్ ఏమిటి?**
1. సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్
2. సెలబ్రేటింగ్ ద వెల్త్ ఆఫ్ ఆక్వా కల్చర్ అండ్ ఫిషరీస్
3. సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఫిషరీస్ అండ్డెవలప్మెంట్
4. సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఆక్వా కల్చర్ అండ్ ఫిషరీస్ డెవలప్మెంట్

**29.కోవిడ్టీకాపైన ఐసిఎంఆర్ చేసినటువంటి అధ్యయనానికి సంబంధించి సరికాని అంశం?**
1. అక్టోబర్21,2021 - మార్చి30 2023 ఆకస్మిక మరణాలకు సంబంధించిన వివరాలను అధ్యయనం చేశారు
2. ఈ అధ్యాయనంలో ఒక డోస్ వ్యాక్సిన్ తీసుకున్న వారిలో ఆకస్మిక మరణాల ముప్పు ఎక్కువగా ఉందని తెలిపింది.
3. ఇందులో భాగంగా 2,916 కంట్రోల్ కేసులు సమాచారాన్ని స్వీకరించింది
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,2,3 సరికానివి 4. పైవన్నీసరైనవి

**30. మహాసముద్రాలు లో అత్యంత లోతైన ప్రాంతానికి ప్రప్రథమంగా చేరుకున్న అమెరికా నౌకదళ మాజీ అధికారి డాన్వాల్స్ ఏతేదిన మరణించారు?**
1. నవంబర్ 11 2023 2. నవంబర్ 12 2023
3. నవంబర్ 13 2023 4. నవంబర్ 14 2023

**జవాబులు :**
1)2, 2)2, 3)3, 4)1, 5)1, 6)2, 7)1, 8)2, 9)4 10)2, 11)3, 12)1, 13)1, 14)3, 15)1, 16)1, 17)2, 18)1, 19)3, 20)4, 21)2, 22)1, 23)2, 24)2, 25)4, 26)4, 27)2, 28)1, 29)2 30)2



యస్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.




# విద్య, ఉద్యోగ సమాచారం

## ఏపీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్

ఏపీలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2 పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 897 పోస్టులను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయను న్నట్లు కమిషన్ వెల్లడించింది. ఈ పోస్టుల్లో 331 ఎగ్జిక్యూ టివ్, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు ఉన్నాయి. డిసెంబర్ 21వ తేదీ నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు విధానం ప్రారంభమవుతుంది. వచ్చే ఏడాది జనవరి 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ పోస్టు లకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు వన్ టైమ్ ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ (ఓటీపీఆర్) ఆధారంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ప్రిలిమినరీ రాత పరీక్ష, మెయిన్స్ రాత పరీక్ష ద్వారా ఈ పోస్టులకు ఎంపిక చేస్తారు. గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షను ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఫిబ్రవరి 25వ తేదీన ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. మెయిన్స్ పరీక్ష తేదీని త్వరలో ప్రకటిస్తామని కమిషన్ పేర్కొంది.

**శాఖల వారీగా ఖాళీల వివరాలు..**

ఎగ్జిక్యూటివ్ పోస్టులు మొత్తం331 ఉన్నాయి. విభాగాల వారీగా ఖాళీలు ఈ కింది విధంగా ఉన్నాయి.

- ఏపీ మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-III(మున్సిపల్ కమిషనర్ సబార్డినేట్ సర్వీస్) పోస్టులు: 4
- సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-II (రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల సబార్డినేట్ సర్వీస్) పోస్టులు: 16
- డిప్యూటీ తహశీల్దార్ (ఏపీ రెవెన్యూ సబార్డినేట్ సర్వీస్) పోస్టులు: 114
- అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (ఏపీ లేబర్ సబార్డినేట్ సర్వీస్) పోస్టులు: 28
- అసిస్టెంట్ రిజిస్ట్రార్ (ఏపీ కో-ఆపరేటివ్ సొసైటీ) పోస్టులు: 16
- ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఏపీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్) పోస్టులు: 2
- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఏపీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్-సర్వీస్) పోస్టులు: 150
- అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఏపీ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ సబార్డినేట్ సర్వీస్) పోస్టులు: 1

**నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 566 ఉన్నాయి.**

విభాగాల వారీగా ఖాళీల వివరాలు..

- అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏపీ సెక్రటేరియట్ సబ్-సర్వీస్) పోస్టులు: 218
- అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (లా డిపార్ట్‌మెంట్- ఏపీ సెక్రటేరియట్ సబ్-సర్వీస్) పోస్టులు: 15
- అసిస్టెంట్ సెక్షన్ఆఫీసర్ (లెజిస్లేచర్- ఏపీ లెజిస్లేచర్ సెక్రటేరియట్ సబ్-సర్వీస్) పోస్టులు: 15
- అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్- ఏపీ సెక్రటేరియట్ సబ్-సర్వీస్) పోస్టులు: 23
- సీనియర్ ఆడిటర్ (ఏపీ స్టేట్ ఆడిట్ సబార్డినేట్ సర్వీస్) పోస్టులు: 8
- ఆడిటర్ (పే అండ్ అకౌంట్ సబ్ ఆర్డినేట్ సర్వీస్) పోస్టులు: 10
- సీనియర్ అకౌంటెంట్ బ్రాంచ్-I (కేటగిరీ-I) (హెచ్ఓడీ)(ఏపీ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సబ్-సర్వీస్) పోస్టులు: 1
- సీనియర్ అకౌంటెంట్ బ్రాంచ్-II (కేటగిరీ-I) (డిస్ట్రిక్ట్) సబ్-సర్వీస్ (ఏపీ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్) పోస్టులు: 12
- సీనియర్ అకౌంటెంట్ (ఏపీ వర్క్స్ అండ్ అకౌంట్స్) (జోన్ వైజ్) సబ్ సర్వీస్ పోస్టులు: 2
- జూనియర్ అకౌంటెంట్ (ఏపీ ట్రెజరీస్ & అకౌంట్స్ సబ్-సర్వీస్) పోస్టులు: 22
- జూనియర్ అసిస్టెంట్ (ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్) పోస్టులు: 32
- జూనియర్ అసిస్టెంట్ (ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్) పోస్టులు: 6
- జూనియర్ అసిస్టెంట్ (సోషల్ వెల్ఫేర్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (కమిషనర్ ఆఫ్ సివిల్ సప్లైస్) పోస్టులు: 13
- జూనియర్ అసిస్టెంట్ (కమిషనర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (కమిషనర్ ఆఫ్ అగ్రికల్చర్ కోఆపరేషన్) పోస్టులు: 7
- జూనియర్ అసిస్టెంట్ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) పోస్టులు: 31
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) పోస్టులు: 7
- జూనియర్ అసిస్టెంట్ (కమిషనర్ ఆఫ్ లేబర్) పోస్టులు: 3
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ యానిమల్ హస్బెండరీ) పోస్టులు: 7
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్) పోస్టులు: 3
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్- డీజీపీ) పోస్టులు: 8
- జూనియర్ అసిస్టెంట్ (డీజీ, ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ సైనిక్ వెల్ఫేర్) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (ఏపీ అడ్వకేట్ జనరల్) పోస్టులు: 8
- జూనియర్ అసిస్టెంట్ (ఏపీ స్టేట్ ఆర్కైవ్స్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) పోస్టులు: 19
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్) పోస్టులు: 4
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్) పోస్టులు: 3
- జూనియర్ అసిస్టెంట్ (ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్-కమ్-లేబర్ కోర్టు) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (ఇంజినీర్-ఇన్-చీఫ్, పబ్లిక్ హెల్త్) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ మైనారిటీస్ వెల్ఫేర్) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (ఇంజినీర్-ఇన్-చీఫ్, పంచాయతీరాజ్) పోస్టులు: 5
- జూనియర్ అసిస్టెంట్ (కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్) పోస్టులు: 12
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్) పోస్టులు: 20
- జూనియర్ అసిస్టెంట్ (ఇంజినీర్-ఇన్-చీఫ్, ఆర్ అండ్ బి) పోస్టులు: 7
- జూనియర్ అసిస్టెంట్ (ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ గ్రౌండ్ వాటర్ అండ్ వాటర్ ఆడిట్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (కమిషనర్ ఆఫ్ యూత్‌సర్వీస్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (కమిషనర్ ఆఫ్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (ఇంజినీరింగ్ రిసెర్చ్ ల్యాబ్స్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (ప్రివెంటివ్ మెడిసిన్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (గవర్నమెంట్ టెక్స్ట్ బుక్ ప్రెస్) పోస్టులు: 1
- జూనియర్ అసిస్టెంట్ (కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్) పోస్టులు: 5
- జూనియర్ అసిస్టెంట్ (కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సర్వీసెస్) పోస్టులు: 2
- జూనియర్ అసిస్టెంట్ (టెక్నికల్ ఎడ్యుకేషన్) పోస్టులు: 9
- జూనియర్ అసిస్టెంట్ (ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్) పోస్టులు: 1



**ముఖ్యమైన తేదీలు..**

- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేదీ: డిసెంబర్ 21, 2023.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 10, 2024.
- స్క్రీనింగ్ టెస్ట్ తేదీ (ప్రిలిమినరీ ఎగ్జామ్): ఫిబ్రవరి 25, 2024..
- వివరాలకు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్ psc.ap.gov.in చూడండి.

### టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2 జనవరి 6, 7 తేదీల్లో

గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించి పరీక్ష నిర్వహణపై టీఎస్‌పీఎస్సీ కసరత్తు ప్రారంభించింది. జనవరి 6, 7 తేదీల్లో నిర్వహించబోయే ఈ పరీక్ష నిర్వహణపై నాంపల్లిలోని టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో సమావేశమై పరీక్ష నిర్వహణ తదితర అంశాలపై చర్చించింది. గ్రూప్-2 పరీక్షను ఈ ఏడాది ఆగస్టు 29, 30న నిర్వహించాల్సి ఉన్నది. అభ్యర్థుల కోరిక మేరకు పరీక్షను, నవంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో మరోసారి వాయిదా పడింది.

**సివిల్ సర్వీసులలో మూడొంతులు ఇంజినీరింగ్ వారే**

2017-2021 మధ్య సివిల్స్ మెయిన్స్ క్లియర్ చేసిన అభ్యర్థుల్లో 63 శాతం మంది ఇంజినీరింగ్ చదివిన వారేనని కేంద్రం వెల్లడించింది. ఆ నాలుగేండ్ల కాలంలో మొత్తం 4,371 మంది సివిల్స్‌కు ఎంపిక కాగా, వీరిలో 2,783 మంది ఇంజినీరింగ్ విద్య చదివినవారేనని తెలిపింది.

1,033 మంది హ్యుమానిటీస్, 315 మంది సైన్స్, 240 మంది మెడికల్ సైన్స్ చదివారని పేర్కొన్నది. ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ మేరకు డాటాను రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. హ్యుమానిటీస్‌లో 597మంది, ఇంజినీరింగ్‌లో 243 మంది పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారని వివరించింది.

**సివిల్ సర్వీసెస్ -2023 మెయిన్స్ ఫలితాలు**

సివిల్ సర్వీసెస్ -2023 మెయిన్స్ ఫలితాలు విడుదలయ్యాయి. సెప్టెంబర్ 15 నుంచి 24 వరకు మెయిన్స్‌ను నిర్వహించగా, ఈ రాత పరీక్షల ఫలితాలను యూపీఎస్సీ విడుదల చేసింది. సుమారుగా 15వేలకు పైగా అభ్యర్థులు ఎంపిక కాగా, కేటగిరిల వారిగా ఫలితాలను విడుదల చేసి, ఎంపికైన వారి హాల్‌టికెట్ నెంబర్లను యూపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వీరికి త్వరలోనే ఇంటర్వ్యూలను నిర్వహించి తుది ఫలితాలను వెల్లడించనున్నారు. ఇంటర్వ్యూ తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని యూపీఎస్సీ వర్గాలు తెలిపాయి.

**క్లాట్-2024 ఫలితాలు విడుదల**

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2024 ఫలితాలు డిసెంబర్ 10 విడుదయ్యాయి. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ లేదా అడ్మిట్ కార్డు నంబర్, పుట్టిన తేదీ వివరాలతో స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిసెంబర్ 3వ తేదీన దేశ వ్యాప్తంగా 139 కేంద్రాల్లో పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. క్లాట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు డిసెంబర్ 12 నుంచి 22 వరకు ఆన్‌లైన్‌లో కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. క్లాట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా 22 ప్రధాన లా యూనివర్సిటీల్లో ప్రవే శాలు కల్పిస్తారు. కాగా నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీలు ఆలిండియా స్థాయిలో ప్రవేశాలకు ఏటా కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్)ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులకు యూజీ, పీజీ కోర్సుల్లో (ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం) ప్రవేశాలు కల్పిస్తారు.

**తెలంగాణ లాసెట్ చివరి విడత కౌన్సెలింగ్**

తెలంగాణ లాసెట్ 2023 చివరి విడత కౌన్సెలింగ్ డిసెంబర్ 11వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. డిసెంబర్ 13వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. డిసెంబర్ 14 నుంచి 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. డిసెంబర్ 19న సీట్లు కేటాయింపు ఉంటుందని లాసెట్ ప్రవేశాల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేశ్‌బాబు తెలిపారు. మూడేళ్లు, అయిదేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సులు, ఎల్ఎల్ఎం కోర్సుల్లో కన్వీనర్ కోటా సీట్లు మొత్తం 6,894 అందుబాటులో ఉండగా.. వీటిల్లో 5,912 మందికి తొలి విడతలో సీట్లు దక్కాయి. వారిలో 65 శాతం మంది వరకు సీట్లు పొందిన కాలేజీల్లో చేరారు. చివరి విడతలో 40 శాతం సీట్లు అందుబాటులో ఉండొచ్చని అంచనా.

**జెన్‌కోలో ఏఈ, కెమిస్ట్ ఉద్యోగాల హాల్‌టికెట్లు**

తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్(జెన్‌కో)లో ఏఈ, కెమిస్ట్ ఉద్యోగాల నియామక రాత పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు విడుదల య్యాయి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ లేదా మొబైల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో పరీక్ష కేంద్రాలు కేటాయించారు. డిసెంబర్ 17వ తేదీన రాత పరీక్ష జరగనుంది.

# తరతరాలు గుర్తుంచుకునేలా యువగళం ముగింపు సభ: మాజీ మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్ న్యూస్: రాష్ట్ర చరిత్ర గతిని మార్చిన సందర్భంగా డిసెంబర్ 20వ తేదీన తరతరాలు గుర్తుంచుకునేలా లోకేశ్ యువగళం పాదయాత్ర ముగింపు సభకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రానున్న ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ శంఖారావంగా నిలవబోతున్న ఆ సభ కోసం ఏర్పాట్లు కూడా అదేస్థాయిలో చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చరిత్రలో ఇప్పటివరకు కనీవినీ ఎరగని రీతిలో యువగళం స్టేజ్‌ను తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. యువగళం ముగింపు సభ ఆర్థిక వనరుల కమిటీ కన్వీనర్‌గా కూడా ఉన్న ప్రత్తిపాటి ఆదివారం విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి సమీపంలో 20న జరగనున్న సభా వేదిక స్థలాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు. 70 ఎకరాల విస్తీర్ణంలోని సభా ప్రాంగణంలో 200 అడుగుల పొడవు, 100 అడుగుల వెడల్పున నిర్మిస్తున్న వేదికను చూశారు. వేదిక నిర్మాణం, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై స్థానిక నాయకులతో చర్చించారు. సభా ప్రాంగణంలో చేపడుతున్న ఏర్పాట్ల పురోగతిని తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంతకముందు అగనంపూడి పరిధి శివాజీనగర్ తెదేపా పైలాన్ వద్ద యువగళం పాదయాత్ర ముగుస్తున్న నేపథ్యంలో.. అక్కడ చేపట్టిన సుందరీకరణ పనులను మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి లోకేశ్ యువగళం పాదయాత్ర ముగింపు సభకు ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరి జిల్లాల నుంచి భారీగా జనాన్ని తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యేలకు, నియోజకవర్గాల



ఇన్‌ఛార్జులకు సూచనలు చేయడం జరిగిందన్నారు.

బహిరంగ సభకు ఆరు లక్షలమంది తరలివస్తారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి 27న ప్రారంభమైన యువగళం పాదయాత్ర 3132 కిలోమీటర్ల మేర సాగిందన్నారు. జగన్‌రెడ్డి దుర్మార్గపు ఆలోచనలు, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు లేకపోతే మొత్తం 4,200 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తిచేసి దేశంలోనే అత్యంత ఎక్కువ కిలోమీటర్లు పాదయాత్ర చేసిన వ్యక్తిగా లోకేశ్ చరిత్ర సృష్టించి ఉండేవారని తెలిపారు. జగన్ అడ్డుకున్నది కొద్ది లోకేశ్ జన హృదయవిజేతగా ఎదిగారన్నారు. ఇవాళ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా లోకేశ్ చెరగనిముద్ర వేశారని అభిప్రాయపడ్డారు. 5 కోట్ల రాష్ట్ర ప్రజలు, తెలుగుజాతితో పాటు దేశ విదేశాల్లోని తెలుగువారిలో లోకేశ్ తనకంటూ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు ప్రత్తిపాటి. తన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా లోకేశ్ ప్రజల్లో ఒక నమ్మకం, విశ్వాసం కలిగించారని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా తెదేపా-జనసేన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లోకేశ్ దగ్గరకు వెళ్లితే తమ సమస్యలు పరిష్కారిస్తారనే విశ్వాసం అందరిలో ఏర్పడేలా చేశారన్నారు. ఇక మిగిలింది జగన్ దొంగల ముఠాను రాష్ట్రం నుంచి సాగనంపడమేనని, యువగళం స్ఫూర్తితో ఇకపై తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త లక్ష్యం అదేకావాలన్నారు ప్రత్తిపాటి. చంద్రబాబు, లోకేశ్ నాయకత్వంలో ఎన్నికల్లో వైకాపాను తరిమికొట్టే వరకు ఏ ఒక్కరూ విశ్రమించరాదని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులున్నారు.




## విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం

మాచర్ల మేజర్‌న్యూస్: విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని వాసవి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మునగాల చిరంజీవి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా మునగాల చిరంజీవి మాట్లాడుతూ 1961లో 11మంది సభ్యులతో వాసవి క్లబ్ ఏర్పాటైందని, నేడు 2లక్షల సభ్యులతో పలు దేశాలలో సేవలందిస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు పలు సూచనలు చేశారు. కష్టపడి చదవటం కాదని, ఇష్టపడి చదవాలన్నారు.

భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకునేందుకు చదువు ఎంతగానో దోహదపడుతుంద న్నారు. చదువును కొందరు కేవలం ఉ ద్యోగాల కోసమేనని భావిస్తున్నారని, కానీ చదువు పట్ల శ్రద్ధ వహిస్తే సమాజం పట్ల ఎలా మెలగాలో నేర్చుకోవచ్చునన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు షేక్ షకీనా, రామారావు, ఆర్సి కేశవరావు, జెడ్సి కోటేశ్వరరావు, కార్యదర్శి పందరి నరసింహారావు, వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు జాయింట్ సెక్రెటరీ బచ్చు రాజ్కుమార్, జాయింట్ ట్రెజరర్ చుందూరు సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను రక్తదానానికి ప్రోత్సహించండి: మంత్రి అంబటి

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్: ఒక వ్యక్తి ఇచ్చే రక్త దానం ముగ్గురి ప్రాణాలను నిలబెడుతుందని, సేకరించిన రక్తం మూడు విధాలుగా ఉపయోగపడు తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు.

ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 51వ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని నియోజకవర్గస్థాయి రక్తదాన శిబిరాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. ఆది వారం ఆయన కార్యాలయంలో వేర్వేరుగా జరిగిన రాజుపాలెం, ముప్పాళ్ల మండల నాయకుల సమా వేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ గత ఏడాది 836 మంది రక్తదానం చేశారని, ఈ ఏడాది 1000మంది రక్తదానం చేసేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు




తెలియజేద్దామని పిలుపునిచ్చారు. విద్యార్థి, యువకు లను, వైఎస్ఆర్‌సిపి శ్రేణులను.. నాయకులు చైతన్యం చేయాలని కోరారు.

సమావేశంలో పక్కాల సూరిబాబు, మర్రి సుబ్బారెడ్డి, తెలుకుట్ల చంద్రమౌళి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమ రావు, ముప్పాళ్ల మండల పార్టీ కన్వీనర్ నక్క శ్రీను, ఎంజె ఆర్ లింగారెడ్డి, సిరిగిరి గోపాలరావు, జె సీఎస్ ఇన్‌ఛార్జ్ రెండెద్దుల వేంకటేశ్వర రెడ్డి,సొసైటీ చైర్మన్ సాయిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కళ్ళం అంజిరెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివ ప్రసాద్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వైయస్సార్సీపీ అనుబంధ విభాగాల బాధ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## స్విమ్మింగ్ పూల్ పోటీల్లో విజేతలకు బహుమతులు



నరసరావుపేట మేజర్ న్యూస్: నరసరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ & ఎన్ కళాశాల ప్రాంగణంలో పల్నాడు డిస్టిక్ స్విమ్మింగ్ పూల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి తొమ్మిదవ సబ్ జూనియర్ & జూనియర్ స్విమ్మింగ్ పోటీలలో 18 జిల్లాల నుంచి పోటీలు నిర్వహించగా గెలిచిన విజేతలకు బహుమతులు అందించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్ర మంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎంపీపీ, జడ్పిటిసి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీటీసీ లు, సర్పంచ్లు, మరియు పల్నాడు డిస్టిక్ స్విమ్మింగ్ పూల్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విజయపురిసౌత్, మేజర్ న్యూస్: ప్రేమకు, శాంతికి, త్యాగానికి ప్రతీక క్రిస్మస్ వేడుకలని రెవరెండ్ డాక్టర్ దానియేలు శ్యాం బాబు అన్నారు.ఆదరణ మానవ సేవా సహాయ సమితి కార్యదర్శి పలుకూరి జోసెఫ్ బాబు ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లోని ది లేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ చర్చిలో ఆదివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ దానియేలు శ్యాం బాబు మాట్లాడుతూ మానవాళిని బిడ్డలుగా స్వీకరించి ఆదరించి ప్రేమించిన క్రీస్తు యావత్ జగత్‌కు జ్యోతిగా నిలిచారని తెలిపారు.క్రీస్తు జన్మదినం లోకానికి దివ్య సందేశం అన్నారు. సర్వమానవాళికి జాలి, దయ , సహనం, నేర్పిన మహా అవతారం ఏసుక్రీస్తు అన్నారు. ప్రభువైన యేసుక్రీస్తు మానవుడిగా మన మధ్య జన్మించిన రోజే క్రిస్మస్ పర్వదినమని అన్నారు.క్రీస్తు జననం చారిత్రక సత్యమని ఆయన పరలోకం విడిచి భువిపైకి రావడం అద్భుతమైన అరుదైన సంఘటన అన్నారు.అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ రఘు ,సంఘ పెద్దలు జక్కి జయరావు,కె. కోటేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు,ప్రహ్లాద, వీరారెడ్డి,చార్లెస్ స్పాట్ తదితరులు పాల్గొన్నారు.

